ప్రజాశక్తి

మంగళవారం 16 మే 2023 | 8 పేజీలు

ప్రకాశం | బాపట్ల

నేడు నిజాంపట్నంకు సిఎం

- ముఖ్యమంత్రి జగన్ సభకు ఏర్పాట్లు పూర్తి
- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి

సిఎం జగన్ (ఫైల్)

సభావేదికను పరిశీలిస్తున్న మంత్రి, ఎంపీ, కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మత్స్యకార భరోసా పంపిణీ కార్యక్రమ ప్రారంభోత్సవం కోసం మంగళవారం బాపట్ల జిల్లా లోని నిజాంపట్నంకు వస్తున్నారు. ఈ సందర్భంగా సిఎం సభకు ఏర్పాట్లన్నీ అధికార యంత్రాంగం పూర్తి చేసింది. ఏర్పాట్లను మంత్రి మేరుగ నాగార్జున, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు, కలెక్టర్ రంజిత్‌బాషా, ఎస్‌పి వకుల్‌జిందాల్ సోమవారం పరిశీలించారు. సభాస్థలి ప్రాంగణాన్ని, హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాలను, సీఎం కాన్వాయ్ వెళ్లు మార్గాన్ని పరి శీలించి భద్రత పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి ముఖ్య మంత్రికి స్వాగతం పలకడానికి వచ్చే విఐపిలు, ప్రజా ప్రతినిధులు వేచి ఉండే ప్రదేశాన్ని, వారు హెలిప్యాడ్ వద్దకు వెళ్ళడానికి ఏర్పాటు చేసిన గ్యాంగ్‌వేలను పరిశీలిం చారు. అనంతరం కాన్వాయ్ వెళ్లు మార్గాన్ని, సభా స్థలి ప్రాంగణాన్ని పరిశీలించారు. కాన్వాయ్ వెళ్ళు మార్గంలో వ్యాపార సముదాయాలకు, గృహాలకు వెళ్ళు వారికి ఆటంకం కలగకుండా బారికేడ్లును ఏర్పా టు చేయించాలని ▶ 2లో

ముఖ్యమంత్రి పర్యటన ఇలా ...

- ఉదయం 9:30కి ముఖ్యమంత్రి వైయస్ జగన్ నిజాంపట్నం చేరుకుంటారు..
- 9.40 వరకు ప్రజాప్రతినిధులను కలుస్తారు.
- 9.55కి స్టాల్స్‌ను సందర్శిస్తారు.
- 10.10కి మత్స్యకార నేతలను కలుస్తారు.
- 10.50 నుంచి 11.35 వరకు సిఎం సభలో ప్రసంగిస్తారు.
- 11:45కి సభను ముగిస్తారు.
- 11:55కి ఆరు నియోజకవర్గాల్లోని ప్రధాన నాయకులతో సిఎం సమావేశమవుతారు.
- 12:30కి నిజాంపట్నం నుంచి తాడేపల్లి బయలుదేరి వెళతారు.

18 వరకు వడగాలుల తీవ్రత

- ఇప్పటికే 44 డిగ్రీలు నమోదు
- ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లాలో 670 చలివేంద్రాల ఏర్పాటు
- ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడి

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లావ్యాప్తంగా వడగాల్పులు వీస్తుండటంతో ప్రజలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ పేర్కొన్నారు. ఇప్పటికే 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైందని, ఈ నెల 18వ తేదీ వరకు వడగాలుల తీవ్రత ఉం టుందని వాతావరణ శాఖ హెచ్చరికల దృష్ట్యా ప్రజలు మధ్యాహ్నం వేళలో ఇళ్ల నుంచి బయటకు రావద్దని ఆయన సూచించారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో సోమవారం ఆయన సంయుక్త కలెక్టర్ కె.శ్రీని వాసులు, డిఆర్ఒ ఆర్.శ్రీలతతో కలిసి ఆయన పాత్రికేయుల సమా వేశం నిర్వహించారు. జిల్లాలో ఎండల తీవ్రత, వడదెబ్బ బారిన ప్రజలకు కల్పిస్తున్న అవగాహన, చికిత్స అందించేందుకు ఆసుపత్రు లు, వైద్య సిబ్బందిని సన్నద్ధం చేసిన తీరును ఆయన వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఆధ్వర్యంలో 670 చలివేంద్రాలను ఏర్పాటు చేశా మన్నారు. వీటిలో మంచి నీరు, అవ కాశం ఉన్నచోట మజ్జిగను పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. ప్రతి అర్బన్, రూరల్ ▶ 2లో

బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు నుంచే పోటీ చేస్తా..

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

5లో

మంత్రి సురేష్

పేదలకు ఇళ్లు కట్టివ్వడం టిడిపికి ఇష్టం లేదు..

8లో

దీర్ఘకాల సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్

ప్రజాశక్తి-రేపల్లె

మత్స్యకార భరోసా పంపిణీకి రేపల్లె నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేపల్లె నియోజకవర్గంలో దీర్ఘకాల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ అన్నారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీరప్రాంత అభివృద్ధి కోసం కొత్త పరిశ్రమలు ప్రకటన చేయాలని, నియోజకవర్గంలో ఉన్న రేపల్లె మున్సిపల్ పట్టణంలో సుమారు 1300 మంది టిడ్కో లబ్ధిదారులు పేదలకు టిడ్కో ఇళ్ల నిర్మాణం గత ప్రభుత్వం ప్రారంభించింది. లబ్ధిదారుల దగ్గర నుంచి రూ.12,500 నుంచి రూ.లక్ష వరకు లబ్ధిదారులు మునిసిపాలిటీకి డిడిలు జమ చేశారన్నారు. తాము అధికారంలోకి వస్తే డబ్బులు తిరిగి ఇస్తాము, టిడ్కో ఇళ్లు పూర్తి చేసి ఇస్తామన్నారు, కానీ రేపల్లె పట్టణంలో గత ప్రభుత్వం చేసిన నిర్మాణం తర్వాత ఇప్పటివరకు ఒక్క ఇటుక కూడా పెట్టి నిర్మాణం పని చేయలేదని అన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి రేపల్లె నియోజకవర్గంలో కీలక సమస్యగా ఉన్న టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని అన్నారు. రేపల్లె నియోజకవర్గంలో మనిషి చనిపోతే అంత్యక్రియలు చేయటానికి శ్మశాన స్థలాలు

మాట్లాడుతున్న మణిలాల్

లేకపోవడంతో కాలువకట్టల మీద, రోడ్లపక్కన శవాలను పూడ్చిపెడుతున్న అనేక దళిత గ్రామాలు, బీసీ వాడలు రేపల్లె నియోజకవర్గంలో నేటికీ ఉన్నాయి. నియోజకవర్గంలో దళితవాడలకి శ్మశాన స్థలాలు కేటాయించాలని కోరారు. నియోజకవర్గంలో ప్రధానంగా రేపల్లె కేంద్రంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల ప్రభుత్వ వైద్యశాలకు అభివృద్ధి చేయాలన్నారు. సిపిఎం నేతలు కే ఆశీర్వాదం, కేవీ లక్ష్మణరావు, జె ధర్మరాజు, డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు నిజాంపట్నంకు సిఎం

(మొదటిపేజీ తరువాయి)

పోలీస్ అధికారులకు ఎస్పి సూచించారు. సభ ప్రాంగణంలోకి విఐపిలు, మరియు సామాన్య ప్రజలు వెళ్ళు ప్రవేశ మార్గాలను, సభా వేదికను పరిశీలించారు. సీఎం కాన్వాయ్ వచ్చే మార్గం నుంచి సభా ప్రాంగణం వరకు పూర్తి స్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి వాటిని కంట్రోల్ రూమ్‌కి అటాచ్ చేయాలన్నారు. అదేవిధంగా సభా ప్రాంగణంలో ప్రతి గ్యాలరీ కవర్ అయ్యే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. విఐపి వాహనాల పార్కింగ్, సభా ప్రాంగణానికి వచ్చు ప్రజల వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి సభకు సుమారు 40 వేల మంది ప్రజలు వస్తారని అంచనా వేశామని, దానికి తగిన విధంగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమాలలో బాపట్ల అడిషనల్ ఎస్పీ పి మహేష్, రేపల్లె డి.ఎస్.పి టి.మురళీకష్ణ, చీరాల డి.ఎస్.పి ఎస్.ప్రసాద్, బాపట్ల డి.ఎస్.పి టి. వెంకటేశ్వర్లు, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

18 వరకు వడగాలులు తీవ్రత

(మొదటిపేజీ తరువాయి)

వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లలో ఒఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచామన్నారు. ఇప్పటివరకు 8 వేల ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశామని, వడగాల్పుల నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సచివాలయ సిబ్బంది ద్వారా 550 అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. వడదెబ్బ బారిన పడకుండా చేయాల్సిన పనులపై కరపత్రాల రూపంలోనూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. అత్యవసరమైతే తప్ప ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం కనీసం 3.30 గంటల మధ్య ఇళ్ల నుండి బయటకు రావద్దని ఆయన సూచించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలు, పొలం పనులు చేసే కూలీలు, గనులలో పనిచేసే కూలీలు ఈ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ ఉదయం 6.30 గంటలకే ప్రారంభించి 11 గంటల లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. చీమకుర్తి మైనింగ్ ప్రాంతాలలో పగటి షిఫ్ట్ డ్యూటీని కూడా రద్దు చేశామన్నారు. కార్మికులు వడదెబ్బ బారిన పడరాదనే ఈ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన చికిత్స అందించేలా అన్ని పిహెచ్‌సి, సిహెచ్‌సి, ఏరియా ఆసుపత్రులలో మందులను, ఓఆర్ఎస్ ఇతర ఫ్లూయిడ్స్‌ను అందుబాటులో ఉంచామన్నారు. డాక్టర్లకు కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలను కూడా ఉదయం, సాయంత్రం వేళల్లోనే మేత కోసం బయటకు తీసుకువెళ్లేలా పశు పోషకులకు సూచించామన్నారు. ప్రజలకు, పశువులకు నీటి ఎద్దడి తలెత్తకుండా జిల్లావ్యాప్తంగా ప్రతి రోజూ 1800 ట్రిప్పులు ట్యాంకర్ల ద్వారా 127 హాబిటేషన్లకు నీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పట్టణాలలో కూడా దాదాపు 67 ప్రాంతాలకు సుమారు 250 ట్రిప్పుల ట్యాంకర్ల ద్వారా తాగు నీరు సరఫరా చేస్తున్నామన్నారు. 309 వ్యవసాయ బోర్లను కూడా తాగు నీటి అవసరాల కోసం అటాచ్ చేసి ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అవసరాన్ని బట్టి మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా దాతలు కూడా ముందుకు రావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో జెసి కె.శ్రీనివాసులు, డిఆర్ఓ ఆర్.శ్రీలత పాల్గొన్నారు.

విద్యార్థుల పుస్తక పఠనం

ప్రజాశక్తి-కొండపి

కొండపి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో సోమవారం విద్యార్థులు పుస్తక పఠనం చేశారని, గ్రంథపాలకుడు కోటేశ్వరరావు తెలిపారు.

పుస్తక పఠనం వలన విజ్ఞానవంతులు అవుతారని, గ్రంథాలయంలో ఉండే వివిధ రకాల పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అనూష

వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి-కొండపి

ప్రభుత్వ వైద్యశాలలో 12 రకాల వైద్య పరీక్షలు ఉన్నాయని, అవసరమైనవారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పెట్లూరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ పి అనూషా తెలిపారు. సోమవారం కొండపి గ్రామ పంచాయతీ సచివాలయంలో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి అనూషా మాట్లాడుతూ ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందాలంటే ఇతర శాఖలకు సంబంధించిన ఉద్యోగులు కూడా భాగసామ్యం కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బిళ్ల అంకయ్య, పెట్లూరు వైద్య సిబ్బంది ఎస్ కృష్ణంరాజు, కెఎల్ నరసింహం, ఎంపిహెచ్ఎస్, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, ఆశాలు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్లు 1,188

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రంలో సోమవారం నాడు అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్లు 1,188 ఉన్నాయని వేలం నిర్వహణాధికారి ఎస్ రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి ధర్మవరం, కోయవారిపాలెం, వెంకటకృష్ణాపురం, ముక్కోడిపాలెం, తాటాకులపాలెం గ్రామాలకు చెందిన పొగాకు రైతులు 1,188 బేళ్లు అమ్మకానికి ఉంచారు. అందులో 1093 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 95 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. అత్యధిక ధర రూ.200, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.198.07 పలికిందని అన్నారు.

CHANGE OF NAME

I, KOTA SUSMITHA, W/o. BOMMISETTY SATISH BABU(Old Name) Resident of D.No.1-850/J, Near Vasavi Apartment,Opp.Jawahar Hospital Road, Chimakurthy Village & Mandal,Prakasam Dist, A.P., I have changed my name from **KOTA SUSMITHA to BOMMISETTY SUSMITHA W/o.BOMMISETTY SATISH BABU(New Name)** Hence forth i will be konw as **BOMMISETTY SUSMITHA** will be applicable for all purpose.

16 నుంచి అంతర జిల్లాల క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని మద్దిరాలపాడులోని పాలడుగు వెంకట్రావు మెమోరియల్ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల స్థాయిలో మ్యాచ్ బాల్ ఆహ్వాన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పాలడుగు రాజీవ్ మౌనికలు తెలిపారు. ఈ సందర్భంగా మద్దిరాలపాడులోని శ్రీజికాలేజి పక్క ఆవరణలోని క్రీడా మైదానంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడలకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ పోటీలకు మొత్తం 16టీములను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పోటీలకు ఎంట్రీ ఫీజు రూ.5 వేలుగా నిర్ణయించారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి లక్ష రూపాయలు, రెండో బహుమతి రూ.60 వేలు ఇస్తారన్నారు. క్రీడా మైదానాన్ని తాలూకా సిఐ రాంబాబు పరిశీలించారు. ముఖ్య అతిథులుగా తాలూకా సిఐ రాంబాబు, గుంటూరు జిల్లా వైసిపి యువజన నాయకులు కల్లం హరికృష్ణారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్గనైజర్ పాలడుగు సందీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 423 OF 2021

M/s.Kapil Chits (Telangana) Private Limited,H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira,Khammam District, Represented by its Branch Foreman, P. Anvesh, S/o, Venkateswar Rao, Age: 32 Years, Occ. Foreman Of above. ...DISPUTANT

VERSUS

Mr.Podili Paul, & 2 Others

To

Opponent No.1. Podili Paul, S/o.Chinna Narasimhulu, Age: 37 Years, Occ: Private Employee, Yamini Durga Fashions, Guntur, R/o.H No:2-570, Gurram Jashuva Colony, Near FCI Back Side, Ongole, Prakasham District.

Opponent No.2. Kaniganti Rajesh Kumar, S/o. Devadas, Age: 36 Years, Occ: Office Sub- Ordinate, The Executive Engineer Agriculturer Marketing, R/o. H.No.43-19-4, Block No-89, New Ajith Singh Nagar, Beside Power Station, Vijayawada.

Opponent No.3. Podili Mahesh, S/o. Rama Rao, Age: 38 Years, Occ: Business, Yamini Durga Fashions, Guntur, R/o.H.No.10-28, CM Road, Raithupeta, Nandigama, Krishna District.

...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 79,**941**/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-05-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా, చీరాల మండలం, రామకృష్ణపురం గ్రామ నివాసి **ఆకృతి మార్కండేయులు గారి కుమారుడు ఆకృతి శివసత్యనారాయణ గారు** మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని నా క్లయింట్ తండ్రిగారైన **ఆకృతి మార్కండేయులు** గారికి పూర్వీకుల ద్వారా సంపాదించబడి వారి తదనంతరం వారసత్వ రీత్యా సదరు మార్కండేయులు గారికి సంక్రమించబడి వారు అనుభవిస్తూ గతించగా వారి తదనంతరం వారసత్వ రీత్యా **మార్కండేయులు గారి భార్య అయిన ఆకృతి మహాలక్ష్మి** మరియు వారి కుమారుడు అయిన నా క్లయింట్ **ఆకృతి శివ సత్యనారాయణగారు** కుటుంబ స్థిరాస్తులను రెండు వాటాలుగా పంచుకొని రిజిస్టర్డ్ బాగా పంపిణీ **దస్తావేజు నెం. 406/2020** చీరాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వారి ద్వారా ఏ షెడ్యూల్ దాఖలా ఆస్తి **మార్కండేయులు** గారి భార్య మరియు నా క్లయింట్ తల్లిగారైన **ఆకృతి మహాలక్ష్మి** గారికి సంక్రమించబడినది మరియు, 'బి' షెడ్యూల్ ఆస్తి నా క్లయింట్ అయిన **ఆకృతి శివ సత్యనారాయణ** సంక్రమించబడి తదాదా నా క్లయింట్ సంపూర్ణ హక్కుభుక్తములు కలిగియున్నారని మరియు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని **'కెన్ఫిన్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్'** ఒంగోలు వారి వద్ద తనఖా ఉంచి ఋణం తీసుకొనుచున్నారు. కావున ఎవరికైనను సదరు ఆస్తి గురించి గాని, హక్కుల గురించి గాని అభ్యంతరాలు వున్న యెడల లిఖితపూర్వకంగా తగిన దస్తావేజులతో ఈ నోటీసు ప్రకటించిన **7 (ఏడు) దినములలోపు**, ఈ క్రింది సంతకందారుని సంప్రదించగలరు. లేని యెడల ఎవ్వరికీ ఏవిధమైన అభ్యంతరాలు గాని, హక్కులు గాని లేవని భావించి మా క్లయింట్ దిగువ షెడ్యూల్ ఆస్తిపై ఋణము తీసుకొనగలరు. గడువు తరువాత వచ్చు అభ్యంతరాలును మా క్లయింట్ గాని రుణదాతను కానీ సిద్ధపరచజాలవని యావన్మందికి తెలియజేయటమైనది. **షెడ్యూల్:** ప్రకాశం జిల్లా, చీరాల సబ్ డిస్ట్రిక్ట్, చీరాల మండలం, చీరాల తాలూకా సర్వే నెంబర్: 334/3ఎ2, రామకృష్ణాపురం గ్రామపంచాయతీ, బ్లాక్ నెంబర్:21, ఓల్డ్ డోర్ నెం. 21-6, ప్రస్తుత డోర్ నెం. 9-21చ అసెస్మెంట్ నెంబర్ : 877, ఆర్‌సిసి కట్టుబడి హౌస్ స్థలమునకు హద్దులు, రామకృష్ణాపురం గ్రామము సర్వే నెంబర్ 334/3ఎ2 లో గల ఆర్‌సిసి కట్టుబడి ఆస్తికి హద్దులు: **తూర్పు:** కొత్తమాసు నాగేశ్వరరావు గారి స్థలం, **పడమర:** రోడ్, **ఉత్తరం:** కారెంపూడి నరసింహారావు స్థలం, **దక్షిణం:** ఎ షెడ్యూల్ దాఖలా దారులు అయిన ఆకృతి మహాలక్ష్మి గారికి రాబడిన స్థలం హద్దు, ఈ హద్దులలో209 చ.గ. లేదా 1881 చ.అ.గా గల స్థలము అందులో నిర్మించబడిన ఆర్-సిసి హౌస్ ఎక్స్‌టెంట్ 1148 చ.అ. గ్రౌండ్ ఫ్లోర్ కట్టుబడి మరియు ఫస్ట్ ఫ్లోర్ కట్టుబడి ఎక్స్‌టెంట్ 226 చ.అ. ఆర్‌సిసి హౌస్ యావత్తు హక్కులతో సహా.

శిఖాకొల్లి రమేష్, న్యాయవాది,
ఎ-బ్లాక్, 4వ ఫ్లోర్, షాప్ నెం. 5(ఎ) గుప్తాస్ స్క్వేర్, 60 ఫీట్స్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఫోన్: 99491 36259

గుల్లపల్లి ప్రసాద్ హాస్పిటల్ వద్ద మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆటో యూనియన్ సభ్యులు

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

వేసవి తాపాన్ని నివారించేందుకు గుళ్లపల్లి శ్రీ లక్ష్మీ గణపతి ఆటో యూనియన్ సభ్యులు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుళ్లపల్లి ప్రసాద్ హాస్పిటల్ వద్ద ఉన్న ఆటో యూనియన్ వద్ద సోమవారం 500 మందికి మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు మామిళ్లపల్లి నరేంద్రబాబు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

GIDDALUR NAGAR PANCHAYAT

E – Procurement Tender notice Roc. No. 48/2022/E1, Dt.15.05.2023
Nit No. 29/2023-24/E1, Dated .15.05.2023 (1 work)
General Fund - Rs.3.00 Lakhs (1 Work)

Further Details can be seen at 'e' procurement Market place in www.eprocurement.ap.gov.in officer inviting bids Commissioner, Giddalur Nagara Panchayat, Giddalur, Andhra Pradesh.

Ph.8978382340

Sd/- xxxxxxxxxx
Commissioner
Giddalur Nagara Panchayat

శింగరాయకొండలో వేర్వేరు రోడ్డు ప్రమాదాలు

రెండు చోట్లా కార్లను ఢీకొన్న లారీలు ● కార్లలో ఉన్న ఐదుగురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని సోమవారం తెల్లవారుజామున జరిగిన రెండు వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో లారీలు కార్లను ఢీకొట్టడంతో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. శింగరాయకొండ పెరల్ డిస్టిలరీ దగ్గర గుంటూరుకు చెందిన కె సామిరెడ్డి, శివపార్వతులు కారులో కుమార్తె పెళ్లి కార్డులు ఇచ్చేందుకు వెళుతుండగా వెనుక నుంచి వచ్చే లారీ కారును ఢీకొట్టడంతో కారు నడుపుతున్న సామిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. హైవే పెట్రోలింగ్ వాహనం పోలీసులు ఎస్ఐ ఫిరోజా ఫాతిమా, ఏఎస్ఐ మహబూబ్ బాషా ఘటన స్థలానికి వెళ్లి రోడ్డో ఉన్న కారును పక్కకు తీసి గాయాలపాలైన సామిరెడ్డిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అదేవిధంగా కలికివాయి వద్ద కారును లారీ ఢీకొనడంతో విజయవాడ చెందిన వెంకట రామసుబ్రహ్మణ్యం కు విజయలక్ష్మి వీరి కుమారుడికి గాయాలయ్యాయి. వీరిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చి అక్కడ ప్రథమ చికిత్స చేసే మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. శింగరాయకొండలో సోమవారం తెల్లవారుజామున రెండు రోడ్డు ప్రమాదాలు జాతీయ రహదారి మీద దక్షిణం వైపు, ఉత్తరం వైపు జరగడంతో పోలీసులు హుటా హుటిన ఘటన స్థలాలను చేరుకొని జాతీయ రహదారి మీద ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేశారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ ఫిరోజా ఫాతిమా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో దెబ్బతిన్న కారు

గాయపడ్డ సామిరెడ్డి

మంటలనార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

జామాయిల్ తోట పాక్షికంగా దగ్ధం

ప్రజాశక్తి-మద్దిపాడు

ప్రమాదవశాత్తూ జామాయిల్ తోట పాక్షికంగా దగ్ధమైన ఘటన కొలచనకోట గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కె వెంకటరమణకు చెందిన జామయిల్ తోటలో సోమవారం మంటలు గమనించి ఒంగోలు అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారు. జిల్లా అధికారి శ్రీనివాసరెడ్డి తమ సిబ్బందితో ఘటన స్థలానికి వెళ్లి మంటలను అదుపులోకి తెచ్చారు. రూ.20 వేల మేరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

ఎపిఇఎపి సెట్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలలో ఎపిఇఎపి సెట్-2023 పరీక్షలు కళాశాల టీసిఎస్ ఐయాన్ సెంటర్‌లో ప్రారంభమయ్యాయని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎపిఇఎపి సెట్-2023 పరీక్షలు ఈ సంవత్సరం జెఎన్‌టియు అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న ఎపిఇఎపి సెట్-2023 పరీక్షలు ఎపిసి వారికి కళాశాలలోని టిసిఎస్ ఐయాన్ సెంటర్‌లో మే 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు, పిసి వారికి 15 నుంచి 16 వరకు రోజుకు 2 షిఫ్టులలో ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నారని కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యా శాఖ నిబంధనలను అనుసరించి విద్యార్థులను ఉదయం 7.30 గంటల నుంచి 9.00 గంటల వరకు, మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 3.00 గంటల వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థులు నియమిత సమయంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్‌తో బాటు సెంటర్ రూట్ మ్యాప్ డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు పరీక్షా కేంద్రాల వద్ద తమ కుల ధృవీకరణ పత్రాలను సమర్పించాలని తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని కోరారు. 215 మందికి గాను 206 మంది మధ్యాహ్నం 215 మందికి గాను 208 మంది మొత్తం 430 మంది అభ్యర్థులకు గాను 414 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలకు డాక్టర్ కె శ్రీనివాసరావు పరిశీలకులుగా విచ్చేశారు. డాక్టర్ ఎస్‌విడి అనిల్ కుమార్ డిప్యూటీ సూపరింటెండెంట్‌గా వ్యవహరిస్తున్నారు.

ఇంజినీరింగ్ కాలేజీలో క్యాంపస్ సెలక్షన్లు

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాలలో డివిస్ లేబరేటరీస్ ఆఫ్ క్యాంపస్ ప్లేస్‌మెంటు నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 17వ తేదీ బుధవారం దివిస్ లేబరేటరీస్ క్యాంపస్ సెలక్షన్స్ ఉంటాయన్నారు. ఆఫ్ క్యాంపస్ సెలక్షన్లకు బిటెక్ మెకానికల్ ఇంజినీరింగ్, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంఎస్‌సి, బిఎస్‌సి (కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎనలిటికల్ కెమిస్ట్రీ) 2023 విద్యా సంవత్సరంలో ఏ కళాశాలలోనైనా పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని, క్యాంపస్ సెలక్షన్స్, రిక్రూట్మెంట్ ఫెసిలిటీలో జరుగునని కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ మొయిద వేణు గోపాలరావు తెలియజేశారు. ఈ క్యాంపస్ సెలక్షన్‌కు అర్హత కలిగిన విద్యార్థులు పాల్గొనాలని, అర్హతను బట్టి సంవత్సరానికి రూ.2.40 లక్షల నుంచి రూ.2.88 లక్షల రూపాయల వార్షిక వేతనం ఉంటుందని అన్నారు. ఈ ఇంటర్వ్యూకు హాజరయ్యే విద్యార్థులు వారి రెజ్యూమ్, ఎస్‌ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, పిజి మార్కుల లిస్టులు, ఆధార్ కార్డ్ జిరాక్స్, 3 పాస్‌పోర్ట్ కలర్ ఫోటోలతో హాజరు కావాలని కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎన్ పూర్ణచంద్రరావు తెలిపారు.

మద్యానికి బానిసై.. ఆత్మహత్య

ప్రజాశక్తి-పర్చూరు

మద్యానికి బానిసై.. మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పర్చూరు మండలం వీరన్నపాలెంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పర్చూరు మండలం వీరన్నపాలెనికి చెందిన వై శివరామకృష్ణ(42) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నాడు. దంపతుల మధ్య మనస్పర్థల కారణంగా శివరామకృష్ణ అతని భార్య 6 సంవత్సరాల క్రితం విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచి కూలి పనులు చేసుకుంటూ తల్లిదండ్రుల వద్దనే ఉంటున్నాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసైన శివరామకృష్ణ డబ్బుల కోసం తల్లిదండ్రులతో ఘర్షణ పడ్డాడు. తండ్రి మందలించటంతో మనస్తాపానికి గురైన శివరామకృష్ణ కూల్‌డ్రింక్‌లో పురుగుమందు కలుపుకొని తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చీరాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్య కాపురానికి రావడం లేదని..

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-అద్దంకి

భార్య కాపురానికి రావడం లేదని యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకొన్న ఘటన మండలంలోని రామాయపాలెంలో సోమవారం జరిగింది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. రామాయపాలేనికి చెందిన మన్నం వెంకటరావు కుటుంబం గత కొంతకాలం నుంచి బొగ్గు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వెంకటరావుకు గత 2 రెండు సంవత్సరాల క్రితం కురిచేడు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన యోగయ్య కుమార్తె సత్యవతితో వివాహం జరిగింది. అయితే గత సంవత్సరం నుంచి భార్యాభర్తల మధ్య చిన్న చిన్న గొడవలు చోటు చేసుకొని ఇరువురూ వేర్వేరుగా ఉంటున్నారు. వెంకటరావు తన తల్లితండ్రి వద్దనే ఉంటూ భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపానికి గురై సోమవారం పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న తల్లితండ్రులు పెద్ద కుమారుడికి, అల్లుడుకు విషయాన్ని తెలియజేసి వారు రాగానే ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందినట్లు వెంకటరావు తండ్రి సుబ్బారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

మద్దిపాడు శాఖ గ్రంథాలయంలో బాలల పుస్తక పఠనం

శిక్షణతో సృజనాత్మకతను వెలికితీయొచ్చు

ప్రజాశక్తి-మద్దిపాడు

శిక్షణతో చిన్నారులలో సృజనాత్మకతను వెలికితీయవచ్చని గ్రంథ పాలకురాలు పివిఎల్ వసుంధరా దేవి తెలిపారు. వేసవి శిక్షణ సందర్భంగా సోమవారం స్థానిక గ్రంథాలయంలో పిల్లలతో కేరమ్స్ తదితర ఆటలు ఆడించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దేపల్లికి తాగునీరు అందించాలని వినతి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులోని అద్దేపల్లి దళితవాడకు గత రెండు నెలలుగా తాగునీరు అందక ప్రజలు నానా అవస్థలు పడుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవటం లేదని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు మాట్లాడుతూ గత కొన్నేళ్ల క్రితం ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి నీరు అందకపోవడంతో డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీరు అందేవిధంగా ఏర్పాటు చేశారని, అది కూడా ప్రస్తుతం బోర్లు పనిచేయకపోవటంతో నీరు అందక సుమారు కిలోమీటర్ పైగా ఉన్న చేతిపంపు నుంచి మహిళలు తాగునీరు తెచ్చుకోవలసిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు. భట్టిప్రోలు-చెరుకుపల్లి మార్గంలో ఏర్పాటు చేసిన బోర్లను పైపులైన్ సిద్ధం చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని, ఆ మేరకు చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పి మనోజ్, భగవాన్ దాస్, వేము రాజేష్, మురుగుడు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-కొండపి

వేసవి ఉచిత శిక్షణా తరగతులు మే 15 నుంచి జూన్4వ తేదీ వరకు ఉంటాయని ఎల్‌వి ప్రసాద్ తెలిపారు. సోమవారం టిజె ఇన్నోవేటివ్ కొండపి సెంటర్‌లో ఎల్‌వి ప్రసాద్ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి బ్రహ్మయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య మాట్లాడుతూ ఈ ఉచిత వేసవి శిక్షణలో చక్కని చేతి రాత, డ్రాయింగ్, జీవన గణితం, మ్యాజిక్ వెనుక లాజిక్ గుర్తించడం, ఆటపాటలతో లెక్కలు, సులభంగా హిందీ నేర్చుకోవడం లాంటివి నేర్పుకోవచ్చని అన్నారు. సెలవులను సద్వినియోగం చేసుకోవాలని, చేతి రాత పరీక్షల్లో మంచి మార్కులు రావడానికి దోహదం చేస్తుందని అన్నారు. ముఖ్య అతిథిగా పెదకండ్లగుంట ప్రధానోపాధ్యాయులు డోలా శ్రీనివాసరావు పాల్గొన్నారు. కాలంతోపాటు ప్రతి విద్యార్థీ పరుగెత్తాలని, చదువుతోపాటు, ఇక్కడ నేర్చే సృజనాత్మక కోర్సులు మనిషిని పరిపూర్ణమైన వ్యక్తిగా మారుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అహ్మద్, తిరుపతిస్వామి, రాజశేఖర్, పాల్గొన్నారు.

తరగతులు ప్రారంభిస్తున్న పశుసంవర్ధక శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి బ్రహ్మయ్య

పారిశుద్ధ్య పనులు తప్పనిసరి

ప్రజాశక్తి-దరిశి

గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులు నెల రోజులపాటు పారిశుద్ధ్య పనులు తప్పక నిర్వహించాలని ఎంపిడిఒ కె కుసుమకుమారి అన్నారు. పంచాయతీ కార్మికులు, ఎఎన్ఎంలు, సర్వేయర్లతో పారిశుద్ధ్య పనులు, ఇళ్ల నిర్మాణంపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే నెలరోజుల పాటు ప్రణాళిక తయారు చేయాలని ఆమె వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి గుత్తా శోభన్‌బాబు, పంచాతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చిన్నారుల పుస్తక పఠనం

గ్రంథాలయంలో చిన్నారులకు శిక్షణ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా ఇంకొల్లు మండలం ఇడుపులపాడు గ్రంథాలయంలో చిన్నారులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకురాలు ఎ శకుంతల తెలిపారు. సెలవుల సందర్భంగా పిల్లలకు వినూత్న పద్ధతిలో కథలు, కార్టూన్ల పుస్తకాలు చూపించి పుస్తకాల పట్ల ఆసక్తి ఉండేలా చూస్తున్నామని శకుంతల వివరించారు.

పోతుకట్లలో వైద్య పరీక్షలు చేస్తున్న కిమ్స్ వైద్యులు

150 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పర్చూరు మండలంలోని పోతుకట్ల విజయ గణపతి దేవాలయం ప్రాంగణంలో ఒంగోలు కిమ్స్ ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి రోటరీ సభ్యులు కోట శ్రీనివాసరావు, ప్రసన్న దంపతులు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతలను అభినందించారు. వైద్యులు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇసిజి, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో క్లబ్ కార్యదర్శి పంబి సదానదందరెడ్డి, పి వెంకన్న, కొమర్నేనివారిపాలెం సర్పంచ్ మున్నంగి వెంకటసుబ్బయ్య, కల్లం వీరారెడ్డి, డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ రాణి, కో ఆర్డినేటర్ రఫీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఆనందబాబు

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరు మండల పరిధిలోని చింతల్ లంక గ్రామానికి చెందిన తోడేటి క్రీస్తుదాసు కుమారుని వివాహ వేడుక సోమవారం చింతల్‌లంక గ్రామంలోని లూథరన్ చర్చిలో జరిగింది. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన కూచిపూడి సురేష్‌కు చెందిన పూరి గృహం ఇటీవల అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి సాల్మన్‌రాజ్ సోమవారం భాదితులకు బీరువా, డ్రస్సింగ్ టేబుల్, వంట సామానులు, రెండు మంచాలతో పాటు కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సాల్మన్ రాజ్ మాట్లాడుతూ ఫౌండేషన్ వేమూరు నియోజకవర్గంలో నిరంతరం పేదలకు అండగా ఉంటుందన్నారు. తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యన్నం సురేష్, యల్లమాటి దాసు, క్రాప నాని, జనసేన నాయకులు సోమరౌతు బ్రహ్మం తదితరులు ఉన్నారు.

యువగళానికి మద్దతుగా

సంఘీభావ పాదయాత్ర

ప్రజాశక్తి-బాపట్ల

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వంద రోజుల మైలురాయి చేరుకున్న సందర్భంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గంలో చుండూరుపల్లి నుంచి అప్పికట్ల వరకు పాదయాత్ర నిర్వహించారు. సోమవారం పొన్నూరు-బాపట్ల మార్గంలో చుండూరుపల్లి సెంటర్ నుంచి అప్పికట్ల వరకు సంఘీభావ పాదయాత్రలో పార్టీ నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాపట్ల తెలుగుదేశం పార్టీ బాధ్యులు నరేంద్రవర్మకు పాదయాత్రలో అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వేమూరు: టిడిపి నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు మద్దతుగా మాజీ మంత్రి, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు చుండూరు మండలంలో సోమవారం సంఘీభావ పాదయాత్ర ప్రారంభించారు. లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం చుండూరు మండలంలో వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సంఘీభావ పాదయాత్ర ప్రారంభించారు. ముందుగా యడ్లపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి ఆనందబాబు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పాదయాత్రలో పాల్గొన్నారు. యడ్లపల్లి గ్రామం ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నుంచి నడిగడ్డపాలెం, చుండూరు అంబేద్కర్ నగర్‌లో వున్న అంబేడ్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌బాబు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లోకేష్ పాదయాత్రకు అనేక అడ్డంకులు సృష్టించినా అన్నిటినీ అధిగమించి పాదయాత్ర విజయవంతంగా చేస్తున్నారని అన్నారు. పాదయాత్రలో లోకేష్‌కు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు. రాబోయేది టీడీపీ ప్రభుత్వమేనని అన్నారు. ఈ పాదయాత్రకు మద్దతుగా వేమూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు.

రేపల్లె: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగాళం పాదయాత్ర 100 రోజులకు చేరుకున్న సందర్భంగా రేపల్లె తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావ యాత్రను నిర్వహించినట్లు శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ చెప్పారు. మండలంలోని కారుమూరు గ్రామం నుంచి ప్రారంభమైన యాత్ర వేజండ్లవారిలంక మీదుగా మోర్లవారిపాలెం, బేతపూడి గ్రామం వరకు నిర్వహించారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైసీపీకి రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడుతారన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు ప్రజల్లో అనూహ్య స్పందన వచ్చిందని తెలిపారు. అరాచక శక్తుల నుంచి రాష్ట్రాన్ని కాపాడాలనే లక్ష్యంతోనే నారా లోకేశ్ పాదయాత్ర చేస్తున్నారని అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే వైసీపీ నాయకులు.. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ఎందుకు విఫలమయ్యారని మండిపడ్డారు. చంద్రబాబు, లోకేశ్‌లకు మద్దతుగా తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో గూడపాటి శ్రీనివాసరావు, జివి నాగేశ్వరరావు, జివి రామారావు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు సంఘీభావం

కొల్లూరు: యువగళం పాదయాత్ర వంద రోజుల మైలురాయి చేరిన సందర్భంగా వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం ఎడ్లపల్లి గ్రామం ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుంచి వయా నడిగడ్డవారిపాలెం మీదుగా అంబేద్కర్ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ పాదయాత్రకు సంఘీభావంగా కొల్లూరు నుంచి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ ఆధ్వర్యంలో భారీఎత్తున కార్యకర్తలతో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు.

పొదిలి: టిడిపి యువ నాయకులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు నగర పంచాయతీలో పాదయాత్ర నిర్వహించారు. పోతవరం గ్రామం నుంచి మార్కాపురం అడ్డరోడ్డు, విశ్వనాథపురం సెంటర్, పోలీస్ స్టేషన్, పెద్దబస్టాండ్, చిన్న బస్టాండ్ సెంటర్ల మీదుగా కాటూరివారిపాలెం వరకు పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా అవినీతి, అక్రమాలు, నిరంకుశ పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దరిశి: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా దరిశి నియోజకవర్గం టిడిపి ఆధ్వర్యంలో మండలంలోని శామంతపూడి నుంచి దరిశికి 8 కిలోమీటర్లు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, దరిశి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు ఆధ్వర్యంలో ఈ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం పాదయాత్రను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత ఉందని ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి గెలవడం సార్వత్రిక ఎన్నికలకు పునాది ఏర్పడిందన్నారు. వైసిపి ప్రభుత్వం అంతా అరాచకాలు చేస్తోందని, ఏ వర్గానికి కూడా మేలు జరగలేదని వారు విమర్శించారు. ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, కూరపాటి శ్రీనివాసరావు, నెమిలయ్య, నాగులపాటి శివకోటేశ్వరరావు, నాయకులు శాగం కొండారెడ్డి, యాదగిరి వాసు, శోభారాణి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిపాడు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాద యాత్ర 100 కిలోమీటర్లు పూర్తి చేసిన సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం మద్దిపాడులో పాదయాత్ర నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ఎన్‌టీఆర్ బొమ్మవద్దకు వచ్చి పూలమాల వేశారు. మల్లవరం వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి బయలుదేరారు. మద్దిపాడు నుంచి వెల్లంపల్లి, కొలచనకోట, మల్లవరం మీదుగా వెంకటేశ్వర స్వామి దేవస్థానం వెళ్లి ప్రత్యేక పూజలు చేయించారు. ఎస్ఎన్ పాడు మాజీ ఎంఎల్ఏ, బిఎన్ విజయ్ కుమార్, మండల టీడీపీ అధ్యక్షులు ఎం జయంత్‌బాబు, మండలంలోని కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాపట్లలో టిడిపి సంఘీభావ పాదయాత్ర

రేపల్లెలో సంఘీభావ పాదయాత్ర

కొల్లూరులో టిడిపి సంఘీభావ పాదయాత్ర

దరిశిలో పాదయాత్ర చేస్తున్న టిడిపి శ్రేణులు

మద్దిపాడులో టిడిపి ఆధ్వర్యంలో పాదయాత్ర

దెబ్బతిన్న పంటలను ప్రభుత్వం కొనాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వర్షాలకు దెబ్బతిని, రంగుమారిన, మొలకెత్తిన మొక్కజొన్న, పసుపు పంటను తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల తహశీల్దారు ఎంఎల్ శ్రావణ్ కుమార్‌కు రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పసుపునకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.6,850 మద్దతు ధరకు బదులుగా క్వింటా 4 నుంచి 5 వేలకు కూడా కొనటం లేదని, వర్షాలకు రంగు మారితే మరో వెయ్యి రూపాయలు తక్కువకు కొనుగోలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అతి ఖరీదైన పసుపు పండించటానికి ఎకరాకు రూ.1.70 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చు అవుతుందని, దిగుబడులు 20 నుంచి 25 క్వింటాళ్లకు మించి రాకపోవటంతో రైతులు లక్ష వరకు నష్టపోతున్నారని వాపోయారు. అలాగే దెబ్బతిన్న పంటలను నమోదు చేసి నష్టపరిహారం అందించాలని, పసుపును రూ.10 వేలుకు కొనుగోలు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య, మండల అధ్యక్షులు కె రామస్వామి నాయకులు జి సుధాకర్, ఎం సత్యనారాయణ, పి మనోజ్, వి భగవాన్ దాస్ తదితరులు ఉన్నారు.

తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు



బుర్రాను సత్కరిస్తున్న ఎంపిపి, నాయకులు

ఘనంగా బుర్రా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ జన్మదిన వేడుకలు హనుమంతునిపాడు మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో వైసిపి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంపిపి గాయం సావిత్రి కేక్ కటింగ్ చేసి.. శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్‌ను గజమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సొసైటీ చైర్మన్ యకంటి శ్రీనివాస్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు భవనం కష్ణారెడ్డి, సర్పంచ్ కత్తి రాజారావు, పిచ్చిరెడ్డి, కస్తాల బాలాజీ, వెంకటరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ నివారణ

అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమర్ధవంతమైన సమాజ భాగస్వామ్యంతో డెంగ్యూ వ్యాధిని నివారించాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో సోమవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16న మంగళవారం జిల్లావ్యాప్తంగా జాతీయ డెంగ్యూ దినోత్సవ వేడుకలను జిల్లా పంచాయతీ అధికారి, మునిసిపల్ కమీషనర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సంయుక్తంగా నిర్వహించాలని ఆదేశించారు. డెంగ్యూ వ్యాధి నివారణకు, దోమలను అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఆర్బో వైరస్ తరగతికి చెందిన నాలుగు రకాల డెంగ్యూ వైరస్‌లతో ఈ వ్యాధి వస్తుందన్నారు. ఈ వ్యాధి మనిషి నుండి మనిషికి ఏడిస్ ఈజిప్ట్ దోమలద్వారా సంక్రమిస్తుందన్నారు. ఆడ ఏడిస్ ఈజిప్ట్ దోమకాటు ద్వారా ఈ వ్యాధి వస్తుందని, దోమపై నల్లని, తెల్లని దారలు ఉండటంతో టైగర్ దోమ గా పిలుస్తారన్నారు. ఈ దోమలు ఇంటిలోపల, ఆవరణలో ఉంటాయని, పగటిపూట మాత్రమే కుడతాయన్నారు. అన్ని రకాల దోమలకంటే ఈ దోమ చాలా బరువైందని, డెంగ్యూ వైరస్‌తో ఇన్‌ఫెక్ట్ అయిన దోమలోనే కాకుండా దోమ గుడ్లలో కూడా ఈ వైరస్ ఉంటుందన్నారు. త్వరితగతిన ఎక్కువ మందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుందని, ఈ దోమ మంచినీటి నిల్వలలో మాత్రమే గుడ్లు పెడుతుందన్నారు. ఈ వైరస్‌తో ఒకటి కంటే ఎక్కువసార్లు డెంగ్యూ వ్యాధి వస్తుందన్నారు. దోమ తెరలు వాడాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేసుకొని వైద్య చికిత్సలు పొందాలని సూచించారు. అనంతరం జాతీయ డెంగ్యూ దినోత్సవ వాల్‌పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, డిఆర్ఒ ఆర్.శ్రీలత, జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బ్రిడ్జిల ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రటరీకి మాగుంట వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అర్జీ ఇస్తున్న ఎంపీ మాగుంట

పిఎంజిఎస్‌వై-3 పథకంలో ఒక రహదారి, 2 బ్రిడ్జిల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర గ్రామీణాభివద్ధి శాఖ సెక్రటరీ శైలేష్ కుమార్ సింగ్‌ను ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి కోరారు. ఈ విషయమై న్యూఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి సెక్రటరీకి వినతియపత్రం అందజేశారు. ఎంపీ మాట్లాడుతూ పొన్నలూరు మండలంలోని ముప్పాళ్ళ గ్రామం పాలేరు నదిపై బ్రిడ్జిని, టంగుటూరు మండలంలో కొండపి నుండి ఎం.నిడమనూరు వరకు ఉన్న రోడ్డు, ముసి నదిపై ఒక బ్రిడ్జిని 2023-24 పిఎంజిఎస్‌వై-3 పథకంలో చేర్చాలని కోరారు. పొన్నలూరు మండలంలోని పాలేరు నదికి ఇరువైపులా ఉన్న 20 గ్రామాల ప్రజలు నదిపై బ్రిడ్జి లేక కందుకూరు రెవిన్యూ హెడ్ క్వార్టర్స్‌కు, ఒంగోలు జిల్లాకు రాకపోకలకు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముసి నదిపై బ్రిడ్జి లేక ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్‌లో ఉన్న మూడు పనులను పిఎంజిఎస్‌వై-3 పథకంలో చేర్చి ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవలసినదిగా కోరారు. దీనికి సానుకూలంగా స్పందించారు. ఈ పనులను త్వరితగతిన 2023-24 పిఎంజిఎస్‌వై-3 పథకంలో నిర్మించేదానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఒంగోలు నుంచే పోటీ చేస్తా..

- జగన్‌ను తప్ప ఎవరినీ లెక్కచేయను..
- మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి
- పీర్లమాన్యంలో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

తాను వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని దర్శి, గిద్దలూరు, మార్కాపురం ప్రాంతాల నుంచి పోటీ చేస్తానని ప్రచారం జరుగుతోందని, అందులో వాస్తవం లేదని, తాను జీవితం ప్రారంభించింది ఒంగోలులోనేనని, ఒంగోలు నుంచే పోటీ చేస్తానని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక 39వ డివిజన్ పీర్లమాన్యంలో రూ.1.34 కోట్లతో నిర్మించిన వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. తాను ఒంగోలు నుంచి కాకుండా ఎక్కడెక్కడ నుంచో పోటీ చేస్తానని ప్రచారం చేస్తున్నారని, అది నిజం కాదని ఉద్ఘాటించారు. తనకు అయిన వాళ్లు, గియిన వాళ్లు ఎవరూ లేరని, తనకు కావాల్సింది కార్యకర్తలేనని చెప్పారు. తమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని తప్ప తాను ఎవరినీ లెక్కచేయనని వివరించారు. ఏ విషయంలోనూ రాజీ పడనని చెప్పారు. పేద ప్రజల ఆరోగ్యానికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. పేదలకు 24గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ అర్బన్ హెల్త్ సెంటర్‌లలో వివిధ రకాల పరీక్షలు ఉచితంగా చేస్తారని, మందులు కూడా ఉచితంగా ఇస్తారని పేర్కొన్నారు. పేదలు అర్బన్ హెల్త్ సెంటర్‌లలో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు, ఒంగోలు నగర ఇన్‌ఛార్జి మేయర్ వేమూరి బుజ్జి, కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, ఇంజినీర్ కె మాల్యాద్రి, 39వ డివిజన్ కార్పొరేటర్ గోలి లక్ష్మీ కోటేశ్వరమ్మ, వైసిపి నాయకులు గోలి తిరుపతిరావు, దుంపా చెంచిరెడ్డి, కండె రమణాయాదవ్ పాల్గొన్నారు.

అన్ని కులాలకు అండగా ఉంటా..

- ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- సర్వజన ఆరామక్షేత్రాలకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒక్క బీసీ కులస్తులే కాకుండా ఏ కులం వారికి కష్టం వచ్చినా తనను సంప్రదించాలని, వారికి తాను అండగా ఉంటానని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. స్థానిక అంజయ్యరోడ్డులోని రంగా రాయుడు చెరువు పక్కన బీసీల లోని 18 కులాల వారికి వేర్వేరుగా సర్వజన ఆరామక్షేత్రం పేరిట ఆరామక్షేత్రాలు నిర్మించేందుకు మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బీసీ కులస్తులు ఎదురు చూస్తున్న ఆరామక్షేత్రాల నిర్మాణానికి నగరం నడిబొడ్డున స్థలం కేటాయించడం జరిగిందని చెప్పారు. అందుకు తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. పలువురు బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ చరిత్రలో తొలిసారి బీసీలలో 18 కులాల వారికి ఒకే చోట ఆరామక్షేత్రాలు నిర్మించడం ఒంగోలులోనే జరుగుతోందని తెలిపారు. ఇందుకు బాలినేని శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీలంతా బాలినేని శ్రీనివాసరెడ్డికి అండగా ఉండాలని, రానున్న ఎన్నికల్లో ఆయన్ను అత్యధిక మెజారిటితో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇంచార్జి మేయర్ వేమూరి సూర్యనారాయణ(బుజ్జి), వైసిపి బీసీ సెల్ నాయకులు కటారి శంకర్, గోలి తిరుపతిరావు, పలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉగ్ర నరసింహారెడ్డి

ట్రిపుల్ ఐటీని సాధించడమే లక్ష్యం

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉగ్ర

ప్రజాశక్తి-పామూరు

ట్రిపుల్ ఐటిని సాధించడమే తన లక్ష్యమని కనిగిరి మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్‌ఛార్జి ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పామూరు నుండి దూబగుంట్ల వరకు పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మినారాయణ, టిడిపి ఒంగోలు పార్లమెంటు సభ్యులు నూకసాని బాలాజీ, పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, షేక్ రహంతుల్లా, ప్రభాకర్ పాల్గొన్నారు.

జేసీతో మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నేతలు

ఏకెవికె కళాశాలపై సమగ్ర విచారణ జరిపించాలని వినతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఏకెవికె జూనియర్ కళాశాలలో జరుగుతున్న పరిణామాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక స్పందన సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఒంగోలు ఏకేవీకే జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆ కాలేజీలో చదువుతున్న ఒక విద్యార్థినితో గత కొన్ని నెలలుగా అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, అసభ్యంగా మెసేజ్‌లు పెడుతున్నాడన్నారు. ఈ విషయాలను విద్యార్థిని ప్రిన్సిపల్ దష్టికి తీసుకుపోయినా ఫలితం లేకపోవడంతో దిశ పోలీస్ స్టేషన్ లో ఏప్రిల్ 28న కేసు పెట్టిందన్నారు. స్పందించిన జెసి ఈ విషయమై విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఎల్.రాజశేఖర్ ఉన్నారు.

పథకాలను రద్దు చేస్తామని చెప్పగలరా.?

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను రద్దు చేస్తామని ప్రకటించి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ఎన్నికలకు రావాలని, పథకాలను కొనసాగిస్తామని తాము ఎన్నికలకు వస్తామని, ప్రజలు ఎవరికి పట్టం కడతారో తేల్చుకుందామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సవాల్ విసిరారు. సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని సచివాలయం-2 పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలు విని అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సంధర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. వ్యవసాయం, విద్య, వైద్య, సంక్షేమ రంగాల కోసం ప్రభుత్వం రూ.లక్షల కోట్లు వెచ్చిస్తోందన్నారు. కరోనా సమయంలోనూ ప్రజలకు అండగా నిలిచిందన్నారు. నాడు-నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు అభివద్ధి చేస్తుంటే పప్పు బెల్లాల్లా డబ్బులు పంచుతున్నారని చంద్రబాబు విమర్శలు చేయడం తగదన్నారు. ఎన్నికల హామీలను నూరు శాతం అమలు చేయడం వల్లే పార్టీకి ప్రజల్లో విశేష ఆదరణ ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసి జగనన్న రుణం తీర్చుకుందామని పిలుపునిచ్చారు. పేదలకు త్వరలోనే ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, జడ్పి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, వైసిపి సోషల్ మీడియా యర్రగొండపాలెం నియోజకవర్గ కో కన్వీనర్ షేక్ ఖాసింబాషా, పంచాయితీ కార్యదర్శి ఈదుల రాజశేఖర్‌రెడ్డి, డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్, ఎంపిడివో రంగసుబ్బరాయుడు, ఇంచార్జి తహశీల్దార్ దాసు పాల్గొన్నారు.

పరీక్షలో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులు

'కిట్స్'లో ఎపి ఇఎపిసెట్ పరీక్ష

ప్రజాశక్తి-పెద్దారవీడు

స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎపి ఇఎపిసెట్-2023 పరీక్ష నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ అన్నా కష్ణా చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కష్ణారెడ్డి మాట్లాడుతూ ఎపిఇఎపిసెట్-2023 పరీక్షలు వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం జరిగిన పరీక్షలో ఉదయం సెషన్‌లో 140 మంది విద్యార్థులు గాను 131 హాజరు, మధ్యాహ్నం సెషన్ లో 140 విద్యార్థుల గాను 133 హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షలు నిర్వహించడానికి టిసిఎగా వేశాపోగు శ్యాంబాబు, కళాశాల టిసిఎగా డాక్టర్ జెవి.అనిల్‌కుమార్ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న ముత్తుముల

'యువగళంకు ప్రజల నీరాజనం'

ప్రజాశక్తి-గిద్దలూరు

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా నీరాజనం పలుకుతున్నారని టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులతో కలిసి సోమవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బూనెబోయిన చంద్రశేఖర్ యాదవ్, బైలాడుగు బాలయ్య, మండ్ల శ్రీనివాసులు, పట్టణ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆర్ఎంపి మృతి

ప్రజాశక్తి-కురిచేడు

రఫీ (ఫైల్)

కురిచేడులోని ఆర్ఎంపి షేక్ రఫీ(57) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ఆయన తండ్రి కురిచేడులో వడ్డముడి డాక్టర్‌గా ప్రసిద్ధి చెంది.. దర్శి నియోజక వర్గంలోనే ప్రజా వైద్యుడిగా పేరుగావించారు. ఆయన బాటలోనే ఆయన కుమారుడు రఫి పేద ప్రజలకు డబ్బులు లేకపోయినా ప్రాథమిక వైద్యం చేసేవారు. రఫీ మృతికి పలువురు సంతాపం తెలిపారు.

22 వరకు దరఖాస్తుల గడువు పొడిగింపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో 2023-2024 సంవత్సరాలకు పాత్రికేయుల అక్రిడిటేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునే గడువును మరో వారం రోజులు పొడిగిస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు సంస్థల ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నెల 22వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫ్రీలాన్స్, వెటరన్, న్యూస్ ఏజెన్సీ జర్నలిస్టు అందరూ ఆన్‌లైన్ వెబ్‌సైట్ డబ్ల్యుడబ్లు డబ్ల్యు.ఐపిఆర్.ఏపి.జిఒవి.ఇన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. అప్‌లోడ్ చేసిన దరఖాస్తు, రెండు ఫొటోలు, ఎక్స్ పీరియన్స్/పాత అక్రిడిటేషన్ కార్డులు, ఆధార్ కార్డు కాపీలు, మేనేజ్ మెంట్ డాక్యుమెంట్లను జిల్లా సమా చార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సమర్పించాల న్నారు. వివరాలకు 9121215351ను సంప్రదించాలన్నారు.

సుబ్రహ్మణ్యం సాహిత్యాభిరుచి అభినందనీయం

జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-చీమకుర్తి

సుదర్శన గ్రానైట్స్ అధినేత నూనె వెంకటసుబ్రహ్మణ్యం సాహిత్యాభిరుచి అభినందనీయమని జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. సోమవారం గడపగడపకూ.. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె నూనె వెంకట సుబ్రహ్మణ్యం నివాసం సందర్శించారు. ప్రముఖ రచయిత మల్లవరపు వెంకటరావు రచించిన తెలుగుతల్లి, మొగిలిరేకులు పుస్తకాలను నూనెవెంకటసుబ్రహ్మణ్యం ప్రచురించారు. ఆ పుస్తకాలను ఈ సంధర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుదర్శన గ్రానైట్ అధినేతలు నూనెఅనుదీప్,చైత్ర దంపతులు, నూనె చంద్రమౌళి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ చల్లా అంకులు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కె శేఖరరెడ్డి, యూత్ అధ్యక్షులు మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు సోమా శేషాద్రి, పత్తి కోటేశ్వరరావు, మన్నం శ్రీధర్, జి.హరి పాల్గొన్నారు.

పుస్తకాలను ఆవిష్కరిస్తున్న టిజెఆర్, బూచేపల్లి

12వ వార్డులో గడపగడపకూ..

సోమవారం స్థానిక 12వవార్డులో గడపగడపకూ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, మండల వైసిపి కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, మన్నం శ్రీధర్ పాల్గొన్నారు.

మరో గ్రంథాలయ ఉద్యమం మన కర్తవ్యం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో పిల్లల భవిష్యత్తు కోసం మరో గ్రంథాలయ ఉద్యమం అవసరమని పలువురు వక్తలు కొని యాడారు. సోమవారం స్థానిక ప్రకాశం భవనం ఎదురుగా 'మంచి పుస్తకం గ్రంథాలయంలో మరో గ్రంథాలయ ఉద్యమం' అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంథా లయ ఉద్యమ కర్త, శాంతివనం నిర్వాహకులు మంచి కంటి మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా మోటార్ సైకిల్ యాత్ర ఈ నెల 17న ఒంగోలు నుంచి ప్రారంభం కానుందని తెలిపారు. డాక్టర్ కొర్రపాటి సుధాకర్ మాట్లాడుతూ పుస్తకం చదివితే పిల్లల ఆలోచన విధానం గొప్పగా ఉంటుం దని, గొప్ప మానవతావదులుగా ఎదుగుతారని తెలిపారు. శాంతివనం ద్వారా ఎన్నో పిల్లల కార్యక్రమాలు చేశామని, ఇప్పుడు పిజిఎస్ఎఫ్ సహకారంతో అనేక పాఠశాలల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నామని, మంచి కంటి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

గ్రంథాలయ ఉద్యమం ద్వారా ఇంకా ఎన్నో గొప్ప ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. చావలి సుధాకర్ మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమం సామాజిక ఉద్యమంగా కొనసాగడానికి ప్రజా సంఘాలు భాగస్వామ్యం కావడానికి సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షురాలు టి అరుణ, నవల రచయిత శ్రీరామ కవచం, మిరియం అంజిబాబు, నూకతోటి శరత్‌కుమార్, నాగిరెడ్డి, చైతన్య దిగ్విజయ్ పాల్గొన్నారు.

ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన ఎన్టీఆర్..

శత జయంతి సభలో టిడిపి రాష్ట్ర నాయకులు

ప్రజాశక్తి-టంగుటూరు

తెలుగు ప్రజల ఆత్మగౌరవం నినాదంతో పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి ఢిల్లీ పీఠాన్ని సైతం గడగడలాడించిన మొట్టమొదటి వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే, టిడిపి పరిశీలకులు దూళిపాళ్ల నరేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక ఒంగోలు రోడ్డులోని రావూరి పేరయ్య కంపెనీ ఆవరణలో ఎన్టీఆర్ శత జయంతి నియోజకవర్గస్థాయి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలే ప్రస్తుత పాలకులకు దిక్సూచిగా మారాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఎంతో సుందరంగా రూపుదిద్దుకునేందుకు సిద్ధమైన అమరావతిని సైకో జగన్ రెడ్డి స్మశానంగా మార్చారని దుయ్యబట్టారు. వైసీపీని తరిమికొట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సంసిద్ధులయ్యారని, ప్రస్తుతం జరిగిన సభలతో పాటు ఈ నెలాఖరున రాజమండ్రిలో నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త మహానాడు నాటికి రాష్ట్ర ప్రజల్లో మరింత మార్పు వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తాత్కాలేక పప్పు, బెల్లాలతో ప్రజలను ఎల్లప్పుడూ మోసం చేయలేవని ముఖ్యమంత్రి జగన్ నుద్దేశించి విమర్శించారు.

ముఖం చాటేసిన ముఖ్య నేతలు..

టంగుటూరు టిడిపి నాయకులు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నియోజకవర్గ స్థాయి ఎన్టీఆర్ శత జయంతి సభలో పలువురు ముఖ్య నేతలు ముఖం చాటేశారు. టిడిపి జిల్లా అధ్యక్షులు దామచర్ల జనార్ధన్ తోపాటు కొండపి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేత మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, మరో నేత బెల్లం జయంత్ బాబు వర్గీయులు కూడా సభకు గైర్హాజరవడం చర్చనీయాంశంగా మారింది. టంగుటూరులో టిడిపి నాయకులు చేపడుతున్న ఏ పార్టీ కార్యక్రమాలకు కూడా టిడిపిలో అత్యంత కీలకంగా ఉన్న

సభలో మాట్లాడుతున్న ధూళిపాళ్ల నరేంద్ర

టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, పోతుల రామారావు వర్గీయులు ఎడముఖం పెడముఖంగా ఉన్నారు. దీంతో టంగుటూరు టిడిపిలో కొంత గందరగోళం నెలకొని ఉంది.

లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా ర్యాలీ

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర సోమవారంతో 100 రోజులు పూర్తయినందుకు సంఘీభావంగా నియోజకవర్గ టిడిపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్దనున్న ఫ్లై ఓవర్ సర్వీసు రోడ్డు నుండి రావూరి వారి కంపెనీ ఆవరణలోని సభాస్థలి వరకు టిడిపి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టంగుటూరు సర్పంచ్ మద్దిరాల మమత, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, పరిశీలకులు మన్నవ మోహనకష్ణ, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కామని విజయకుమార్, కామని నాగశ్రీను, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, రాష్ట్ర టిడిపి మహిళా నాయకులు రాయపాటి సీతమ్మ, తోకల భారతి పాల్గొన్నారు.

కదిరి బాబూరావును సత్కరిస్తున్న ఛైర్మన్

భైరవకోనలో 'కదిరి' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సిఎస్.పురం

ప్రముఖ పర్యాటక కేంద్రం, శైవ పుణ్యక్షేత్రమైన భైరవకోనలో సోమవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసిపి కావలి నియోజకవర్గ పరిశీలకులు కదిరి బాబూరావు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా దేవస్థానం ఛైర్మన్ సిద్ధా రమణారెడ్డి స్వాగతం పలికారు. అనంతరం స్థానిక జలపాతం వీక్షించారు. శ్రీత్రిముఖదుర్గ అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఛైర్మన్ రమణారెడ్డి ఆధ్వర్యంలో కదిరి బాబురావును సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మిత్రులు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్పీ సిహెచ్.నరోత్తమ్‌రెడ్డి, మాజీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.రమేష్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త టి.గిరిధర్‌రెడ్డి, అడ్వకేట్ జి.మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మూరం కాశిరెడ్డి, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, మన్నేపల్లి చిన్ని, బోయిన మహేంద్ర,టి.బాబురావు పాల్గొన్నారు.

బిజెపికి బుద్ధి చెప్పిన కర్ణాటక ప్రజలు

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుబ్బారావు

ప్రజాశక్తి-చీమకుర్తి

మతతత్వ బిజెపికి కర్ణాటక ప్రజలు తగిన బుద్ధి చెప్పారని సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ తుమ్మల సుబ్బారావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పోలీసుస్టేషన్ సెంటర్‌లోని ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ విగ్రహాల కు పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తుమ్మల సుబ్బారావు మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేశారు. కర్ణాటక గెలుపుతో దేశంలో కాంగ్రెస్ శ్రేణులు నూతనోత్సాహంతో ఉన్నాయని, రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మద్ది వెంకటరావు, మండల కార్యదర్శి ఆకుల ఏడుకొండలు, రాష్ట్ర నాయకులు దాసరి రవి, చలపతిరావు, రాజు, అంజయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఆంజనేయులు, కాలేషా పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-టంగుటూరు

కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశాలతో స్పందించిన టంగుటూరు పంచాయతీ అధికారులు పంచాయతీ పరిధిలోని పలు కాలువలను శుభ్రపరిచారు. సోమవారం పంచాయతీ కార్యదర్శి నర్రా జగదీష్ బాబుతో పాటు సచివాలయం, పారిశుద్ధ్య సిబ్బంది స్థానిక 2వ నెంబర్ సచివాలయం ఎదురుగా మురుగు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతున్న కాలువను శుభ్రపరిచారు. గత శుక్రవారం జిల్లా కలెక్టర్ సచివాలయం ఎదురుగానే ఇంత అధ్వానంగా పారిశుధ్యం ఉందని సిబ్బందిపై తీవ్రంగా మండి పడ్డారు. సిబ్బందికి షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి జగదీష్ బాబు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేశారు. దీనిపై పలు శివారు కాలనీల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-కనిగిరి

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏరువారిపల్లి సర్పంచ్ డి వెంకటయ్య తెలియజేశారు. పర్యావరణహిత జీవన శైలి కార్యక్రమాన్ని గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.రెడ్డినాయక్, ఫారెస్ట్ గార్డ్ ఎస్.నరసింహం పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో విధులు పట్ల ఎవరైనా అలసత్వం ప్రదర్శిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం బాపట్ల జిల్లా నిజాంపట్నంకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వస్తున్న నేపథ్యంలో సోమవారం నిజాంపట్నంలో జిల్లా ఎస్పీ బందోబస్త్ నిర్వహించనున్న పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. బందోబస్త్ విధులను పోలీస్ అధికారులకు క్లుప్తంగా వివరించారు. బిటి టీమ్‌లు ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసి అనుమతించాలన్నారు. సెక్టార్‌లలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, కాన్వాయి పార్టీ, రోప్ పార్టీల విధుల నిర్వహణపై పూర్తి వివరాలు

బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి

తెలియజేశారు. రూఫ్ టాప్‌లలో విధులు నిర్వహించేవారు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. సుమారు 1500 మంది పైగా పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. ట్రాఫిక్, పార్కింగ్ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అందరూ సమయపాలన పాటిస్తూ, డ్యూటీ పాస్ పోర్ట్‌లో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాల్లో వారు పూర్తి సామర్ధ్యంతో డ్యూటీ విషయంలో పూర్తి స్పష్టత కలిగి ఉండి బందోబస్త్ విధులు నిర్వహించాలన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సమస్యని వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. విధుల పట్ల ఎవరైనా అలసత్వం ప్రదర్శించినా, గైర్హాజరు అయిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. పోలీస్ అధికారులకు బ్రీఫింగ్ ముగిసిన అనంతరం హెలిపాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు జిల్లా ఎస్పీ కాన్వాయి ట్రయిల్ రన్ నిర్వహించారు.

జగనన్నను మరోసారి దీవిద్దాం: కుందురు

ప్రజాశక్తి-పొదిలి

రాష్ట్రంలో పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని దీవించి వచ్చే ఎన్నికల్లో మరోసారి బాధ్యతలు అప్పగించాలని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం పొదిలి నగర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి పెద్దపీట నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత దేశంలో జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల సాకారం చేసేందుకు జగనన్న కాలనీల ఏర్పాటుతో దేశంలో అత్యధికంగా 34 లక్షల మంది పేదలకు ఇళ్లు నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మరోసారి గెలిపించేందుకు ప్రజలు దీవించాలన్నారు. ఈ సందర్భంగా రాజుపాలెం వాసులు, నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ డైరక్టర్ జూపల్లి ఏడుకొండలు, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మాజీ మండల కన్వీనర్ జి శ్రీను, మాజీ జడ్‌పిటిసి సాయి రాజేశ్వరరావు, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌కె మస్తాన్‌వలి, నగర పంచాయతీ కమీషనర్ డానియల్ జోసఫ్, వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ అధ్యక్షురాలు ఎస్‌కె నూర్జహాన్ బేగం, మండల, నగర పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో రాస్తారోకో

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని రామచంద్రకోట ఎస్సీపాలెంకు చెందిన ప్రజలు మంచినీటి కోసం మార్కాపురం, దోర్నాల రహదారిపై ఖాళీ బిందెలతో ధర్నా చేపట్టారు. గత మూడు రోజులు క్రితం డీప్ బోరు మోటరు కాలిపోయినప్పటికీ పంచాయితీ పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో నీటి సమస్య అధికమైంది. గత్యంతరం లేక పొలాలకు వెళ్లి నీళ్ల తెచ్చుకునే పరిస్థితి దాపురించింది. అయితే సకాలంలో విద్యుత్ ఉండకపోవడంతో ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. రహదారికి ఇరువైపులా వాహనాలు

రాస్తారోకో చేస్తున్న ప్రజలు

నిలిచిపోయాయి. దోర్నాల ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్‌ను నియంత్రించారు. వెంటనే మరమ్మతులు చేసి నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో వంద మంది దాకా ప్రజలు ఖాళీ బిందెలతో పాల్గొన్నారు.

అర్హులకు అందని సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇప్పటి వరకు సంక్షేమ పథకాలు అర్హులకు సక్రమంగా అందలేదని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పేర్కొన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సంధర్భంగా సోమవారం గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో మండలంలోని బోయలపల్లి ఆత్మానంద స్వామి దేవాలయం దగ్గర నుంచి యర్రగొండపాలెంలోని పుల్లలచెరువు సెంటర్ వరకు 7.3 కిమీ పాదయాత్ర చేపట్టారు. ఈ సంధర్భంగా పాదయాత్రను ప్రారంభించిన ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ అధిక ధరలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు డాక్టర్ మన్నె రవీంద్ర, టిడిపి

టిడిపి యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నియోజకవర్గ పరిశీలకుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, కామేపల్లి వెంకటేశ్వర్లు, తోటా మహేష్ నాయుడు, షేక్ వలి, గురిజేపల్లి జిలాని, షేక్ మస్తాన్‌వలి, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

సొంత భవనానికి నోచని తపాలా కార్యాలయం

అద్దె భవనంలో యర్రగొండపాలెం ఉప తపాలా కార్యాలయం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని పోస్టాఫీసుకు స్థలం ఉండి కూడా అద్దె భవనంలో కొనసాగుతోంది. గ్రామంలోని పెద్ద జుమ్మా మసీదు వద్ద గ్రామ నడిబొడ్డున కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని అప్పటి నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు కొణిజేటి రోశయ్య మంజూరు చేయించారు. అయితే స్థలం ఉండి కూడా దశాబ్దాలుగా అద్దె భవనంలో కొనసాగుతూ వేలకు వేలు అద్దెలు చెల్లిస్తున్నారు. ఉప తపాలా కార్యాలయానికి కేటాయించిన స్థలం చుట్టూ అన్యాక్రాంతం కాకుండా ఇనుప కంచెను ఏర్పాటు చేసి, ఈ స్థలం ఉప తపాలాకు చెందినదని, అతిక్రమించిన వారు శిక్షార్హులు అని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. దశాబ్దాల తరబడి సొంత స్థలం ఉండి భవన నిర్మాణానికి ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కనపడుతోంది. ప్రభుత్వ కార్యాలయం నిర్మాణానికి స్థలం లేక పలు కార్యాలయాలు అద్దె భవనాలలో మనగడ సాగిస్తుంటే, ఉప తపాల శాఖ వారు మాత్రం స్థలం ఉండి కూడా నిర్మాణానికి

పోస్టాఫీసుకు కేటాయించిన స్థలం

ప్రయత్నాలు జరగడం లేదు. ప్రస్తుతం ఈ కార్యాలయం పట్టణంలోని ఓ సినిమా థియేటర్ వెనుక సందులో చాలీ చాలని గదుల్లో నిర్వహిస్తున్నారు. అందరికీ అందుబాటులో ఉండాల్సిన ఉప తపాలా కార్యాలయం, పట్టణ చివరి భాగంలో కనిపించని సందులో ఉంచడంతో చాలా మంది ప్రజలు, వయసు పైబడిన వారు ఉప తపాలా శాఖ సేవలు

అద్దె భవనంలో నడుస్తున్న పోస్టాఫీసు

పొందేందుకు అవస్థలు పడుతున్నారు. దీంతో పోస్టల్‌లో ఆర్‌డి కట్టేవారు, డిపాజిట్ చేసేవారు ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉప తపాలా శాఖ అధికారులు స్పందించి ప్రజల అవసరాలు తీర్చే విధంగా విశాలమైన గదులతో ఉప తపాలా కార్యాలయ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని యర్రగొండపాలెం ప్రజలు కోరుతున్నారు.

పర్చూరులో క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు

కొనసాగిన క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-పర్చూరు

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో పర్చూరు స్టేడియంలో ఏలూరి యూత్ స్పోర్ట్స్ కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ రెండోరోజు టోర్నమెంట్‌ను పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు మానం హరిబాబు, మండల అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్, ఎంపీటీసీ కాపు రవిచంద్ర టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. పటిష్ట ఏర్పాట్ల మధ్య అభిమానుల హర్షధ్వానాలతో టోర్నమెంట్ ఉత్సాహంగా సాగింది. ఉదయం మ్యాచ్‌లో ఎస్ఎంకెఎస్ పంతర్స్ ఢిల్లీ వర్సెస్ బుల్స్ ఒంగోలు తలపడ్డాయి. ఎస్ఎంకెఎస్ పంతర్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బుల్స్ ఒంగోలు జట్టు వారు 18.5 ఓవర్లో 148 పరుగులకు ఆల్ ఔట్ అయ్యారు. మొహమ్మద్ తహ 64 పరుగులు (29బాల్స్) 6ఫోర్లు, సిక్స్‌లు కొట్టాడు. పి మనోహర్ 40 పరుగులు (23బాల్స్) 3ఫోర్లు 3సిక్స్‌లు కొట్టాడు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

క్రీడలతో మానసిక ఉల్లాసం పెరుగుతుందని ఉప్పుగుండూరు శాఖా గ్రంథాలయం గ్రంథపాలకురాలు పి నాగరజని పేర్కొన్నారు. సమ్మర్ కోచింగ్‌లో భాగంగా సోమవారం విద్యార్థులకు క్రీడలు, డ్రాయింగ్, పుస్తక పఠనం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఆసక్తిగా పాల్గొన్నారు.

పెట్లూరులో 'గడపగడపకూ..'

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని పెట్లూరు గ్రామ పంచాయితీలో ఈ నెల 17వ తేదీ నాడు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ బ్రహ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రారంభం అవుతుందని అన్నారు. మండలంలోని ఎంపిపి, జడ్‌పిటిసి, అధికారులు, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

మెరిట్ విద్యార్థులకు మంత్రి అభినందన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సోమవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అభినందించారు. పదో తరగతి ఫలితాల్లో 576 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన పి అశ్రిత దేవరాయ అనే విద్యార్థినికి రూ. ఐదు వేలు బహుమతిగా అందజేశారు. మండల ద్వితీయ స్థానంలో నిలిచిన అశోక్ నాయక్ రూ. ఐదు వేలు, తతీయ స్థానంలో నిలిచిన షేక్ ఆరిఫ్‌కు రూ. ఐదు వేలు చొప్పున అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయ భాస్కర్, ఎంఈఓ పి ఆంజనేయులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సామ్యూల్ జాన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శేషారత్నం పాల్గొన్నారు.

'ఆ స్థలాలు మాకొద్దు'

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దోర్నాల మేజర్ పంచాయితీ పరిధిలోని హసనాబాద్ వద్ద దోర్నాలకు చెందిన 400 మంది పేదలకు లే అవుట్ తయారు చేసి ఇండ్ల స్దలాలు పంపిణీ చేశారు. అయితే ఆ స్దలాలు దోర్నాలకు ఏడు కిమీ దూరంలో కొండలు, గుట్టల మధ్య ఉన్నాయి. దీంతో సోమవారం సుమారు 50 మంది దాకా మహిళలు అక్కడి స్దలాలు రద్దు చేసి దోర్నాల సమీపంలో ఇండ్ల స్దలాలు మంజూరు చేయాలని కోరుతూ వారికిచ్చిన ఇంటి పట్టాలను తహాశీల్దార్‌కు అందజేశారు.

మండే ఎండల్లో సిఎం సభ.!

అధికారులకు సవాల్‌గా మారిన జనసమీకరణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పగటి పూట బయటకు వచ్చేందుకు ప్రజలు సాహసించడం లేదు. జిల్లా లోని అన్ని ప్రాంతాలూ నిప్పుల కొమిలిలా మారుతున్నాయి. ఇలాంటి సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మత్స్యకార భరోసా పంపిణీ కార్యక్రమ ప్రారంభోత్సవం కోసం మంగళవారం జిల్లాలోని నిజాంపట్నంకు వస్తున్నారు. సిఎం సభను విజయవంతం చేసేందుకు జిల్లాలోని మత్స్యకార గ్రామాల నుంచి అధికార యంత్రాంగం జనసమీకరణ చేస్తోంది. ఇందుకోసం 250 వరకు ఆర్టీసీ, 300కు పైగా ప్రైవేట్ వాహనాలు సిద్ధం చేశారు. దీంతో పాటు బాపట్ల చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా జనసమీకరణకు వాహనాలు సిద్ధం చేశారు. కానీ మంగళవారం జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకు ఉంటుందని వెల్లడవుతున్న నేపథ్యంలో జనాన్ని సభకు తేవడం అధికారులకు శక్తిని మించిన పనిగా మారింది. సిఎం జగన్ తాను సభకు వచ్చే వేళల్లో మార్పు చేసి కొంచెం ముందుగానే నిజాంపట్నం వస్తున్నా.. సభ ముగిసి జనం తిరిగి ఇళ్లకు మండుటెండల్లోనే వెళ్లాల్సి ఉంటుంది. ప్రజలు సురక్షితంగా ఇళ్లకు చేర్చడంలో ఇబ్బందులు వస్తాయన్న భయం అధికారుల్లో ఉంది. ప్రజలకు వడదెబ్బ తగలకుండా తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా సభ జరిగే ప్రాంతమంతా చల్లగా ఉండేలా చూడటంతో పాటు మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు సౌకర్యాలు కల్పించాలని, సభకు వచ్చే వారికి ఆహారపొట్లాలు అందించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ రంజిత్ భాషా అధికారులను ఆదేశించారు.

సభావేదికను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి

పేదలకు ఇళ్లు కట్టివ్వడం

టిడిపికి ఇష్టం లేదు..

మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ సురేష్

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రంలోని పేదలకు సొంత గూడు కల్పించాలని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్షలాదిగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని, టిడిపికి మాత్రం పేదలందరికీ ఇళ్లు ఇవ్వడం ఇష్టం లేకనే ఆ పార్టీ అనుకూల పత్రికలో తప్పుడు కథనాలు రాయిస్తున్నారని మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆరోపించారు. సోమవారం సాయంత్రం స్థానిక తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి సురేష్ మాట్లాడారు. టిడిపిని, టిడిపికి వత్తాసు పలుకుతున్న మీడియాను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాజధాని ప్రాంతంలో పేదలకు అన్ని వసతులతో ఇళ్లు కటించి ఇవ్వడం టిడిపి నేతలకు అసలే ఇష్టం లేదని.. అందుకే అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. టిడిపి హయాంలో టిడ్కో నివాస గృహాల కోసం ప్రజల నుంచి రూ.50 వేలు, రూ.లక్ష, రూ.2 లక్షలు ఇలా వారి ఇష్టమొచ్చినట్లుగా వసూళ్లు చేసి.... ఇళ్లు కట్టకుండా, డబ్బులివ్వకుండా పేద ప్రజలను ఇబ్బందులు పెట్టారని ఆరోపించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క రూపాయికి ఇళ్లు కట్టించి ఇస్తుంటే ఓర్వలేక టిడిపి నేతలు ఓ పత్రిక ద్వారా అబద్ధాలు, అవాస్తవాలు, కల్పితాలు రాయిస్తున్నారని చెప్పారు. ఆ పత్రిక జర్నలిజంలో విలువలు కోల్పోతుందన్న విషయాన్ని యజమాని గుర్తించాలన్నారు. జర్నలిజం వేరు... రాజకీయాలు వేరనే విషయాన్ని ఇప్పటికైనా గుర్తించాలన్నారు.

రాజధాని ప్రాంతంలో పెనుమాక, యర్రబాలెం, దొండపాడు, అనంతవరం, తుళ్లూరు తదితర ప్రాంతాల్లో మొత్తం రూ.350 కోట్లతో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. మరో రూ.వంద కోట్లతో మౌలిక సదుపాయాలైన వాటర్, డ్రైనేజి, రోడ్లు, విద్యుత్ వంటి పనులు పూర్తి కావచ్చాయన్నారు. ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించినా రాజధాని ప్రాంతంలో పేదలకు సంబంధించి టిడ్కో ఇళ్లను కట్టించి ఇస్తామన్నారు. వచ్చే డిసెంబర్‌కు 2.63 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. అందు కోసం రూ. 14వేల కోట్లను వెచ్చిస్తున్నట్లు చెప్పారు. వీటిని పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు. ఇప్పటికే 60వేల గృహాలు సిద్ధం చేశామన్నారు. కళ్ళెదుటే కట్టిన గృహాలు రాష్ట్ర ప్రజలకు కనిపిస్తుంటే... ఎల్లో మీడియాకు కనిపించకపోవడంతోనే నిజాలు రాయలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలైన డ్వాక్రా రుణాలు, వ్యవసాయ రుణాలు మాఫీ తదితర హామీలను అమలు చేయలేకపోవడంతో ప్రజలు 2019 ఎన్నికల్లో టిడిపికి బుద్ధి చెప్పారని గుర్తు చేశారు.

మత్స్యకార భరోసా ద్వారా

12,060 మంది లబ్ధిదారులకు సాయం

నేడు నిజాంపట్నంలో పంపిణీ చేయనున్న సిఎం జగన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చేపల వేటే జీవనాధారంగా జీవనం సాగిస్తున్న మత్స్యకార కుటుంబాలకు అండగా ఉండేందుకు సముద్రంలో చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకార భరోసా పథకం కింద రాష్ట్రప్రభుత్వం రూ.10 వేలు ఆర్థిక సాయం అందిస్తుంది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మంగళవారం బాపట్ల జిల్లా, నిజాంపట్నంలో మత్స్యకార భరోసా ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేయనున్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు సముద్రంలో వేట నిషేధ సమయాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఈ కాలంలో ప్రతి మత్స్యకారునికి ఆర్థిక సాయం కోసం సర్వే చేసి అర్హుల జాబితాను రూపొందించారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,23,519 మంది మత్స్యకారులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి రూ.123.52 కోట్లను మత్స్యకారుల ఖాతాల్లో నేరుగా జమచేయనున్నారు. బాపట్ల జిల్లాలో 12,060 మంది లబ్ధిదారులను గుర్తించారు. జిల్లాలోని నిజాంపట్నం మండలంలో మత్స్యకార భరోసా లబ్ధిదారులు మొత్తం 5.065 ఉండగా, రేపల్లె మండలంలో 1.824 మంది, చీరాల మండలంలో 1.843మంది, బాపట్ల మండలంలో 1.369 మంది, చినగంజాం మండలంలో 983 మంది, వేటపాలెం మండలంలో 976 మంది మత్స్యకారులకు వైయస్ఆర్ మత్స్యకార భరోసా ద్వారా ఆర్థిక సాయం అందనుంది.